**శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం-ఉపమాక క్షేత్రం**

**ఉపమాక గ్రామం, నక్కపల్లి మండలం,**

**విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్.**

# ఆలయ నిర్వాహణ

18 వ శతాబ్ధము వరకు పంచరాత్ర ఆగమ పండితులు ఇరువురు వెంకటరంగాచార్య మరియు భట్టాచార్యులు ఈ దేవాలయ నిర్వహణ, నిత్యార్చనాదులు శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రమును అనుసరించి వైభవోపేతముగా జరుపుచుండెడివారు.

తరువాత బ్రిటీష్ గవర్నమెంట్ వారు విశాఖపట్నం వద్వాన్ రాణీ చెముడు జమీకి జమిందారిణీ వారికి ఈ దేవాలయము పరిపాలనను భీముని పట్నం బంగ్లాలో అప్పగించిరి. జమీందారీల రద్దు చట్టం అమలులోనికి వచ్చినంత వరకు ఈ దేవాలయము పరిపాలన పూర్వవైభవమునకు తగ్గకుండా ఉండేది. జమిందారు పరిపాలనలో ఈ స్వామి వారికి కైంకర్యము చేయుటకు నలుగురు అర్చక స్వాములు, ఇద్దరు ద్రావిడ వేద పండితులు, ఒక వేద పండితుడు, ముగ్గురు తోట మాలీలు, అయిదుగురు భజంత్రీ మేళము వారు వగైరా ప్రధానముగా సేవలందించెడివారు. తరువాత వారు వంశపారంపర్య ధర్మకర్తలుగా నేటికినీ వ్యవహరించుచున్నారు. ప్రతి సంవత్సరము ఫాల్గుణ శుద్ద ఏకాదశినాడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణమునకు మంగళ సూత్రములు, మధు పర్కములు వారు పంపుచునే యున్నారు.